

# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం I 15 I మార్చి I 2023 I పేజీలు :5


# ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాటు పూర్తి

**– డిపార్ట్మెంటల్ ఆఫీసర్ కె వెంకటేశ్వర్రావు**



**నాగార్జునసాగర్, మార్చి 14 (మనం న్యూస్) :** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డిపార్ట్మెంటల్ ఆఫీసర్ కె వెంకటేశ్వరావు తెలిపారు ప్రథమ ఇంటర్ పరీక్షకు 507 మంది హాజరుకానున్నారని తెలిపారు..హిల్ కాలనీ ప్రభుత్వ జూనియర్ కళాశాల, బీసీ గురుకుల కళాశాల, పెద్దవూరకి చెందిన న్యూ విజన్, కేజీవీబీ, ఎస్టీ మైనార్టీ కళాశాల విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారు.ఈరోజు పరీక్ష విధివిధానాలపై ఇన్విజిలేటర్లతో తో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో చీఫ్ సూపర్డెంట్ ప్రిన్సిపాల్ పాండయ్య పాల్గొన్నారు

# ప్రభుత్వ అనుమతి సాకుతో ఇసుక అక్రమ రవాణా

**– ప్రభుత్వ పాఠశాల నిర్మాణాలకు అనుమతితో ఇసుక దందా**

**–చింతపల్లి మండలంలో పట్టింపులేని అధికారులు**

**చింతపల్లి మార్చి 14(మనం న్యూస్):** అనుమతి సాకుతో ఇసుక అక్రమ రవాణ జోరుగా కొనసాగుతుం నల్గొండ జిల్లా చింతపల్లి మండలంలోని అంగడి కుర్మపల్లి గ్రామంలోని వాగు నుంచి కిష్టరాయినిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి అనుమతి పేరుతో ఇసుక దందా చేస్తున్నారు. పాఠశాల నిర్మాణానికి చింతపల్లి తహసీల్దార్ సదరూ వ్యక్తికి ఇసుక తీసుకపోవడానికి అనుమతి ఇవ్వడం జరిగింది.సదరూ వ్యక్తి మాత్రం అనుమతి పేరుతో జేసీబీ, ట్రాక్టర్లతో వాగు నుంచి ఇసుకను ప్రైవేట్ స్థలంలో డంపు చేసి అక్రమాలకు పాల్పడుతున్నారని కుర్మపల్లి ఎంపిటీసీ సభ్యురాలు ఎగిరిశెట్టి అనిత శ్రీశైలం ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై ఎస్సై, బాలకృష్ణ, చింతపల్లి తహసీల్దార్, అర్ఐ యాదయ్యలకు ఫిర్యాదు చేశారు. ట్రాక్టర్లు, జేసీబీ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇది ఇలా ఉండగా గతంలో వాగు నుంచి ఎవ్వరైనా అక్రమంగా...

2లో...



# టి.ఎస్.పి.ఎసి నిర్వహించిన అన్ని పరీక్షలపై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలి..

**– తెలంగాణ విద్యావంతుల వేదిక డిమాండ్**



**నల్లగొండ, మార్చి 14 (మనం న్యూస్) :** తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన అన్ని పరీక్షలకు సంబంధించి సిట్టింగ్ జడ్జి చేత న్యాయ విచారణ జరిపించాలని తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు డిమాండ్ చేసారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ వస్తే అవినీతికి,అక్రమాలకు, లంచగొండితనానికి తావు ఉండదని అంతా పారదర్శకంగా జరుగుతుందని తెలంగాణ సమాజం భావించింది. కానీ అన్ని డిపార్ట్మెంట్లో అవినీతి పేర్కొనపోయిందని లంచగొండితనం విలాయ తాండవం చేస్తుందని స్పష్టంగా అర్థమవుతుంద న్నారు. పరీక్షల నిర్వహణలో ప్రభుత్వం యొక్క నియంత్రణ కొరవడినట్లు స్పష్టంగా కనబడుతుందన్నారు అందుకు నేడు బయటపడిన భాగోతమే నిదర్శనం అన్నారు.ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన రంగం లోకి దిగి విచారణ ను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.

# దొంగల ముఠా ముగ్గురు అరెస్ట్

**–రిమాండ్ కు తరలించిన మాడుగుల పల్లి ఎస్ఐ కైగూరు నరేష్**



**మాడుగులపల్లి, మార్చి 14 (మనం న్యూస్) :**

మాగులపల్లి మండల పరిధి పెద్దదేవలపల్లి గ్రామం లోని గల ఎన్ఎస్పి కెనాల్ కు ఉన్న మోటార్ కేబుల్ దొంగలించిన. మరియు పెద్ద దేవులపల్లి రెడ్డీస్ ల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో దొంగతనానికి పాల్పడిన. దొంగల పేర్లు వివరాలు 1) సింగం రమేష్ సన్నాఫ్ కృష్ణయ్య వయసు ( 28 ) కులం బెస్త వృత్తి వ్యవసాయం,2) చందనబోయిన వెంకటేష్ సన్నాఫ్ రామచంద్ వయసు (28) కులం ముదిరాజ్, 3) మంత్రి నాగరాజ్ సన్నాఫ్ రామచంద్ర వయసు ( 28 ) కులం ముదిరాజు వృత్తి వ్యవసాయం, అందరూ పెద్దదేవులపల్లి గ్రామానికి చెందినవారు వారి నుండి 50 కేజీల కాపర్ వైర్ రికవరీ చేసి వాటి విలువ సుమారు 70 వేల రూపాయలు ఉంటుంది. వారిని మాడుగుల పల్లి ఎస్ఐ కైగూరి నరేష్ రిమాండ్ కు తరలించామని తెలిపారు.

# ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతున్నది

**– డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**భూదాన్ పోచంపల్లి, మార్చి 14 (మనం న్యూస్):** కాంగ్రెస్ నాయకులారా అధైర్య పడకండి వచ్చే ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతున్నది అని డిసిసి అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు,మున్సిపల్ కేంద్రంలోని టైం అసోసియేషన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అనంతరం వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీని ఎదుర్కొనే సత్తా కాంగ్రెస్ పార్టీకే ఉందని తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని వచ్చే ఆరు నెలల్లో కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా అధికారంలోకి వస్తుంది ఏ ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అధైర్య పడకుండా పోరాటం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేష్, గుడిగంటి రమేష్ గౌడ్, భారత వాసుదేవ్, భారత లవ్ కుమార్, బండారు ప్రకాష్ రెడ్డి, కుక్క కుమార్, భోగ విష్ణు, మొటే రాజు, గ్యార సందీప్, కీర్తి సంజీవ్, జినూకల కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సీసీ రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే భగత్

**హాలియా, మార్చి 14 (మనం న్యూస్) :**



చిన్న అనుముల గ్రామస్తులు నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే నోముల భగత్ గారికి నీరాజనం కెసిఆర్ గారి వెంటే మేము అంటూ ర్యాలీగా బయలుదేరి పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికిన గ్రామస్తులు గతంలో పాలించిన నాయకులు ఏరోజు మాకు పట్టించుకోలేదు.. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే భగత్ గారి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి జై బిఆర్ఎస్ ,జై కేసీఆర్,జై కేటీఆర్,జై జగదీశ్ రెడ్డి, జై నోముల అనే నినాదాలతో మార్మోగిన చిన్న అనుముల

సీసీ రోడ్డు, డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన చేసిన నాగార్జున సాగర్ శాసనసభ్యులు నోముల భగత్ గారు.. హాలియా పట్టణం, అనుముల 8 వార్డు లో పట్టణ అభివృద్ధి కొరకు రూ.20 లక్షల వ్యయంతో నూతన సీసీ రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణాన పనులకు శంకుస్థాపన చేసి నాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ గారు అనంతరం ఎల్లమ్మ తల్లి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... మున్సిపాలిటీలు అభివృద్ధి లక్ష్యంగా హాలియా పట్టణం లో అభివృద్ధి పరుస్తూ గత ప్రభుత్వాలు ఏనాడూ హాలియా పట్టణాన్ని గతంలో పాలించిన నాయకులు పట్టించుకున్న దాకలు లేవని గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతూనే బంగారు తెలంగాణ లక్ష్యంతో గ్రామాలలో వైకుంఠధామాలు, రైతు వేదికలు, పల్లె ప్రగతి లు ఏర్పాటుచేసి దీనికి ప్రజలు అధికారులు సహకరించాలని కోరారు. గ్రామాలలో ప్రజలు, అధికారులు సహకరిస్తే హలియా మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందుతుంది. సీఎం కేసీఆర్ గారి నాయకత్వంలో హాలియా పట్టణం రూపు రేఖలు మారుతున్నాయి. పట్టణం అభివృద్ధి కొరకు వెజ్ నాన్ వెజ్ మార్కెట్, మినీ స్టేడియం, లైబ్రరీ, డిగ్రీ కళాశాల హాలో అభివృద్ధి పనులు కెసిఆర్ గారి నాయకత్వంలో హాలియా పట్టణం అభివృద్ధి చెందుతుంది.గతంలో పాలించిన నాయకులు ప్రజలను ఓటు బ్యాంకుకు తప్ప ఏనాడు ప్రజల గురించి పట్టణ అభివృద్ధి గురించి పట్టించుకున్న దాఖాలు లేవు. సీఎం కేసీఆర్ గారి నాయకత్వంలో ఇప్పుడు పల్లెలు, పట్టణాల రూపురేఖలు మారుతున్నాయి. ఇలాంటి నాయకుడికి ప్రజలు ఆశీర్వదిస్తే ఇలాంటి అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు ప్రజలకు ఇంకా ఎన్నో ప్రవేశపెడతారని అన్నారు.ఈ కార్యక్రమం లో జడ్పి వైస్ ఛైర్మన్ ఇరిగి పెద్దులు, మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి,హాలియా మున్సిపల్ ఛైర్మన్ వెంపటి పార్వతమ్మ -శంకరయ్య, హాలియా మార్కెట్ ఛైర్మన్ జవాజీ వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నల్లగొండ సుధాకర్, మండల పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, హలియా పట్టణ అధ్యక్షుడు చెరుపల్లి ముత్యాలు,మండల ప్రధాన కార్యదర్శి యనమల సత్యం, కౌన్సిలర్ ప్రసాద్,అన్నేపాక శ్రీను,హలియా కో -అప్షన్ మెంబర్లు రావుల లక్ష్మమ్మ -లింగయ్య, చాపల సైదులు, 8వార్డు అధ్యక్షుడు బొడ్డుపల్లి ఈదయ్య, కౌన్సిలర్ లు నల్లబోతు వెంకటయ్య, అన్నేపాక శ్రీను, జింకల ప్రసాద్,గుర్రపోడ్ పీఏసీఎస్ ఛైర్మన్ ఆవుల వెంకన్న యాదవ్, నియోజకవర్గ యాదవ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నడ్డి బాలరాజు, పట్టణ యూత్ అధ్యక్షుడు సైదా చారి,డైరెక్టర్ ప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు మెండే సైదులు, పట్టణ ఎస్సీ సెల్ పట్టణ ప్రధాన కార్యదర్శి బుర్రి మొగులయ్య,జింకల ప్రసాద్,7వార్డు ఇంచార్జి దుర్గారావు,బొడ్డుపల్లి మురళి,రెడ్డిపల్లి జానకి రాములు,నాగార్జున సాగర్ నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు పిల్లి అభినయ్ యాదవ్, బీఆర్ఎస్వీ నాయకులు హుస్సేన్,గొర్ల సైదయ్య, రావుల శేఖర్, రావుల శంకర్, చంద నాగిరెడ్డి,జూపల్లి కృష్ణ, సింగం కోటి,చంటి,అఖిల్,పిల్లి వెంకట్ యాదవ్, గుండెబోయిన భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అనుమతి సాకుతో ఇసుక అక్రమ రవాణా

(మొదటి పేజీ తరువాయి)

ఇసుక తరలిస్తే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఇసుక అక్రమ రవాణ ఆరికకట్టాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ విషయంలో రెవిన్యూ అధికారుల పాత్ర ఉందని ఎంపీటీసీ సభ్యులు అనిత శ్రీశైలం అనుమానం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్రమ రవాణ ఆరికట్టి యజమానిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## అక్రమ రవాణపై చర్యలు తీసుకోవాలి:

### ఎగిరిశెట్టి అనిత శ్రీశైలం,

### ( ఎంపీటీసీ సభ్యురాలు కుర్మపల్లి)



ప్రభుత్వ అనుమతి పేరుతో వ్యక్తులు ఇసుక రవాణా చేస్తున్నారు. ప్రభుత్వం గుర్తించిన పాఠశాలలకు ఇసుక రవాణ చేయాలని అధికారులు ఆదిశిస్తే...ఇతర స్థలాలో ఇసుక డంపు చేసి అక్రమాలకు పాల్పడుతున్నారు. పోలీసులు, రెవిన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్రమ రవాణాను నియంత్రించాలి.

# చిట్యాలలో భారీగా పిడిఎస్ బియ్యం పట్టివేత

**చిట్యాల, మార్చి 14**

**(మనం న్యూస్):**



చిట్యాల మండల పరిధిలో ని వనిపాకల గ్రామంలో భారీగా రేషన్ బియ్యంను సోమవారం రాత్రి పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వనిపాకల గ్రామంలో బత్తాయి తోటలో లీజులు తీసుకొని అక్రమంగా రేషన్ బియ్యం డంప్ చేసి చుట్టుపక్కల ఫామ్ లకు అర్ధరాత్రులు సరాఫరా చేస్తున్నారు.సోమవారం రాత్రి బియ్యాన్ని సూర్యాపేట జిల్లాలోని రైస్ మిల్లులకు కోళ్ల ఫామ్ ఆంధ్ర కు తరలిస్తురనే పక్కా సమాచారం మేరకు సీ ఐ శివరాం రెడ్డి, ఎస్ ఐ ధర్మ లు పట్టుకున్నారు.

# కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే భగత్

**హాలియా, మార్చి 14 (మనం న్యూస్) :**

హాలియా పట్టణం 4 వ వార్డు ఆకాంక్ష స్కూల్ లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే నోముల భగత్ .శిబిరానికి సంబంధించిన ఏర్పాట్లపై అధికారులను, ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. యంత్రాలను ఆయన స్వయంగా పరిశీలించారు.మున్సిపాలిటీలో ఇప్పటివరకు జరిగిన శిబిరాల వివరాలు మరియు రిజిస్టర్ల నిర్వహణ తదితర విషయాలపై చర్చించారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలిగించకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో జడ్పి వైస్ ఛైర్మన్ ఇరిగి పెద్దులు గారు, చైర్ పర్సన్ వెంపటి పార్వతమ్మ శంకరయ్య గారు మున్సిపల్ కమిషనర్ గారు, పీహెచ్‌సీ సిబ్బంది. మరియు ఇతర



ప్రజాప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

# కంటి వెలుగుపై కళాజాత



**జాజిరెడ్డిగూడెం, మార్చి14(మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని తొట్టిబాయ్‌తండా గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంపై ప్రజలకు అవగాహన మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు హరితహారం, సీజనల్ వ్యాధుల పరిసరాల పరిశుభ్రత పర్యావరణ పరిరక్షణ, నీటి సంరక్షణపై వివిధ శాఖలపై తెలంగాణ సాంస్క ృతిక సారధి సూర్యాపేట జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు కళాబృందంచే ఆటాపాట మాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో వెన్నల నాగరాజు, గడ్డ ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పల్లెల రాములు, పాక ఉపేందర్, లక్ష్మణ్, మంజుల, నాగలక్ష్మి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**తిరుమలగిరి, మార్చి14**

**(మనం న్యూస్):**




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామాల్లో అందరు వినియోగించుకోవాలని ఎంపీపీ నెమురగొమ్ము స్నేహలత అన్నారు. మంగళవారం మండలంలోని కోక్యాతండాలో ఆరోగ్యమేళా, కంటి వెలుగు శిబారిన్న ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి చూపు మందగించిన వారి కోసం ప్రభుత్వం ఉచితంగా శిబిరాలు ఏర్పాటు చేసి కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు కంటి అద్దములు అందజేస్తున్నారన్నార. ఈకార్యక్రమంలో సీహెచ్‌వో బిచ్చునాయక్, సర్పంచ్ గుగులోతు తారమ్మ, క్యాంప్ డాక్టర్ సమతరాణి,సూపర్ వైజర్ రామచంద్ర, లలిత, పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి, సరిత, రజిత, ఏల్లేష్, ప్రేమ్‌కుమార్, అంగన్‌వాడీ టీచర్సు, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

# లక్ష్మయ్య మృతదేహానికి నివాళులర్పించిన మార్కెట్ చైర్మన్ చంద్రారెడ్డి

**త్రిపురారం, మార్చి 14 (మనం న్యూస్) :**






త్రిపురారం మండల కేంద్రానికి చెందిన తెలుకుంట్ల లక్ష్మయ్య తెల్లవారు జామున అనారోగ్య కారణంతో మృతి చందంగా విషయం తెలుసుకున్న నిడమనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మర్ల చంద్రారెడ్డి స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి లు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు వారితోపాటు మర్ల అనిల్ కుమార్ రెడ్డి, పొలిశెట్టి ఆదినారాయణ , పొలిశెట్టి యాదగిరి నాగరాజు, మట్టయ్య తదితరులున్నారు.

# పిఏసిఎస్ సొమ్మును వెంటనే రికవరీ చేయాలి

**– పిఏసిఎస్ జరిగిన అవినీతిపై అధికారుల నిర్లక్ష్యం – సీపీఎం**



**భూదాన్ పోచంపల్లి, మార్చి 14 (మనం న్యూస్):** అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని జూలూరు గ్రామంలో పీఏసీఎస్ ముందు రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులతో కలిసి మంగళవారం రోజున ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోటా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సింగల్ విండోలో అవినీతి జరిగిందని 2022 సంవత్సరంలో అధికారులు చాలా వివరింగా ఆడిట్ రిపోర్టులో పొందుపరచడం జరిగింది కానీ ఇప్పటివరకు దాని విషయంలో అధికారులు ఎలాంటి స్పందన లేకుండా వ్యవహరిస్తూ ఉన్నారని ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం వారి సంక్షేమం కోసం ప్రాథమిక వ్యవసాయ సంఘాలను ఏర్పాటు చేస్తే అట్టి సంఘాలను కొందరు దుర్వినియోగం పాల్పడుతూ ఆరు కాలం కష్టపడి పంట పండించిన రైతుల కష్టాన్ని ఎంతో నమ్మకంతో సింగల్ విండో లో అమ్మకం కొనుగోలు జరుపుతుంటే వారు ఎదేచ్ఛగా వచ్చిన లాభాలను దుర్వినియోగం చేస్తూ పూట గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు పలుమార్లు స్థానిక సింగల్ విండో డైరెక్టర్లు అధికార పార్టీ ప్రజాప్రతినిధులకు సింగల్ విండోలో ఎలాంటి సమాచారాలు లేకుండా వ్యవహరిస్తున్నారని చెప్పుకున్న ఫలితం లేకపోవడంతో వారు గతంలో డైరెక్టర్లకు రాజీనామా చేస్తామని అనడంతో కొన్నిసార్లు సింగల్ విండో వారితో చర్చలు జరిపి చర్చలకు విఫలమైనట్లు తెలిపినారు కానీ అధికారులు ఇంత అవినీతి జరుగుతున్న రైతుల సొమ్మును కుల్లగొట్టి దుర్వినియోగానికి పాల్పడిన ందుకు స్పందించడం లేదని రైతుల సొమ్మును దుర్వినియోగానికి పాల్పడితే సహించేది లేదని వెంటనే అవినీతికి పాల్పడిన డబ్బును వెంటనే రికవరీ చేయాలని అధికారులు తగిన విచారణ జరిపి అవినీతికి పాల్పడిన వారిపై పది రోజులలో చట్టరీత్యా చర్యలు తీసుకొని డబ్బులను రికవరీ చేయాలని లేని పక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో సింగల్ విండో లో రైతులందరినీ పెద్ద ఎత్తున సమీకరించి జిల్లా కేంద్రంలో ఉన్న కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తున్నామని వారు అధికారులను హెచ్చరించారు వీరితో పాటు ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి సింగల్ విండో మాజీ డైరెక్టర్ బాణాల ఎల్లారెడ్డి. డైరెక్టర్లు అందెల జ్యోతి బొబ్బల బాలకృష్ణారెడ్డి గట్టు రామ్ రెడ్డి ఉడుతల జంగయ్య యాదిరెడ్డి రైతు సంఘం జిల్లా నాయకులు పగిళ్ల లింగారెడ్డి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు రైతు సంఘం నాయకులు గూడూరు బుచ్చిరెడ్డి నెల కంటి జంగయ్య కల్మోరి బిక్షపతి వారాల మల్లారెడ్డి వీరారెడ్డి పగిళ్ల లావణ్య పత్తి బిక్షపతి దాసరి రాజు నవీన్ బుగ్గ లక్ష్మయ్య జంగారెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కందడి రాంరెడ్డి కాసుల పన్నీరు అంజయ్య నాగరాజు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# హాత్ సే హాత్ జోడో అభియాన్ పాదయాత్రను విజయవంతం చేయాలి

**– ముస్కు శ్రీనివాస్ రెడ్డి**



**అనంతగిరి, మార్చి 14 (మనం న్యూస్) :** హత్ సే హత్ జోడో అభియాన్ పాదయాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ టీపీసీసీ మాజీ అధ్యక్షులు నల్గొండ ఎంపీ కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి టిపిసిసి ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఉత్తంపద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని గ్రామాలలో 16-03-2023 నుండి 20-03-2023 తేదీ వరకు హత్ సే హత్ జోడో అభియాన్ పాదయాత్ర ప్రారంభించడం జరుగుతుందని అందులో భాగంగా 16-03-2023 ఉదయం ఎనిమిది గంటలకు అనంతగిరి మండలంలోని గొండ్రియాల గ్రామంలో పాదయాత్ర ప్రారంభించడం జరుగుతుంది కనుక ఇట్టి కార్యక్రమానికి మండలంలోని గ్రామశాఖ అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు ముఖ్య కార్యకర్తలు అందరూ హాజరై ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో కోదాడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునుగుల గోపాల్ రెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు దేగ కొండయ్య సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరావు బాబురావు జొన్నలగడ్డ కోటేశ్వరావు వినయ్ సురేష్ రామకోటయ్య హట్యా తదితరులు పాల్గొన్నారు.

# కంటివెలుగు ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి



**హుజూర్‌నగర్ ,మార్చి14(మనంన్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటివెలుగు -2వ విడత కార్యక్రమాన్నిపట్టణంలోని 13వ వార్డులో మంగళవారం కౌన్సిలర్ తేజవత్ రాజానాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమం ద్వారా 8సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లల నుండి వద్దుల వరకు ఎటువంటి దృష్టిలోపం ఉన్న ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి వారికి అవసరమగు శస్త్రచికిత్స, కళ్ళా అద్దాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కంటివెలుగు శిభిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల పరిధిలో కంటివెలుగు ఆపరేషన్లు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, ఆర్పీలు, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు. కరక్కయలగూడెంలో..... మండల పరిధిలోని కరక్కయలగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిభిరాన్ని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, సర్పంచ్ కీత జయమ్మ ధనమూర్తితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో ఎస్కే. మౌలానా, ఎంపీటీసీ మచ్చా వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ చింతకుంట కల్పన, కీత అప్పారావు, రామయ్య, పంచాయితీ కార్యదిర్శ సతీష్, వైద్య, గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా శ్రీ ఆంజనేయస్వామి వారికి అభిషేకం

**.....ఆలయ ప్రధానార్చకులు పవన్‌శర్మ ఆధ్వర్యంలో నిర్వహణ**

**....జై శ్రీరాం అనే నామస్మరణతో మర్మోగిన వెంకటేశ్వరస్వామి దేవాలయం**



**చింతపల్లి మార్చి 14 (మనం న్యూస్):** చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామ పంచాయతీలోని వెంకటేశ్వరనగర్ (మాల్)లోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం లో దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ఐదు రోజులుగా కన్నుల పండువగా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం గుట్టపై శ్రీఆంజనేయ స్వామి విగ్రహానికి పంచమృత సహిత, సింధూరాభిషేకం అత్యంత భక్తి శ్రద్ధలతో చేశారు. సాయింత్రం ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌పై పట్టణ పురవీధుల గుంగా శోభాయాత్ర నిర్వహిస్తారు.విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదంతో పాటు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఆలయ కమిటీ ఛైర్మన్ మల్లోజు జగన్‌చారి, ధర్మకర్తలు మాస మంజుల భాస్కర్, అండేకార్ హరిప్రసాద్, గురుస్వామి ఇడుకుళ్ల ఎట్టయ్య జయమ్మ కుటుంబ సభ్యులు, మల్లోజు ఆచారి, ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్రశంశ పత్రాలు అందజేత




**చింతపల్లి మార్చి 14(మనం న్యూస్):** చింతపల్లి మండలంలోని కుర్మేడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందినవిద్యార్థులకు స్టాండర్డ్ రైటింగ్ కాంపిటీషన్ పరీక్ష నిర్వహించి మంగళవారం విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు ఆడపాల వాణీ ప్రశంశ పత్రాలు అందించారు. ఈ మేరకు బ్యూరో ఆఫ్ ఇండియాన్ స్టాండర్డ్ కమిటీ నుంచి రూ.2500 విద్యార్థులకు బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాపకులు కృష్ణవేణీ, శాస్త్రవేత్త విదిశారెడ్డి, డాక్టర్ ఇంద్రసేనారావు, విశ్రాంత శాస్త్రవేత్త సాయికృష్ణ, పాల్గొన్నారు.

# ప్రజలకు హాని కలిగించే కాలుష్య పరిశ్రమలు వెంటనే తరలించాలి

**– దోతిగూడెం గ్రామస్తులు**



**భూదాన్ పోచంపల్లి, మార్చి 14 (మనం న్యూస్):** మండల పరిధిలోని దోతిగూడెం గ్రామంలో ఉన్న దాదాపు ఏడు కంపెనీలను వెంటనే బయటికి తరలించాలని లేకపోతే తీవ్ర స్థాయిలో ధర్నాలు ఉంటాయని గ్రామస్తులు హెచ్చరించడం జరిగింది మంగళవారం దోతి గూడెం పరిధిలోని జూల కంపెనీ ముందు దోతి గూడెం రైతులు గ్రామస్తులు పెద్ద ఎత్తున ధర్నా చేయడం జరిగింది, పగిళ్లరామిరెడ్డి, రావుల శేఖర్ రెడ్డి, పగిళ్ల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మల్లమ్మ మృతి బాధకరం: మాజీ ఎమ్మెల్యే బాలునాయక్

**....తక్కళ్లపల్లి గ్రామంలో శోకసముద్రంలో గంటా రాములు కుటుంబం**



**చింతపల్లి మార్చి 14 (మనం న్యూస్):** చింతపల్లి మండలం తక్కళ్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంటా రాములు ధర్మపత్నీ మల్లమ్మ మంగళ వారం తుదిశ్వాస విడిచారు. ఈ మేరకు దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ విషయం తెలుసుకోని వెంటనే ఆమె మృతదేహానికి పూల మాల వేసి ఘననివాళి అర్పించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ గుండ్లపల్లి అనిత నరసింహారెడ్డి, పోతగోని రామస్వామి, రవీందర్‌గౌడ్, మేతరి యేసు జగన్ పాల్గొన్నారు.

